ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, అక్టోబర్ 1: నాణ్యమైన ఉత్పత్తుల తయారీలో సూర్యాపేట జిల్లాను చిరునామాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అందుకు కావాల్సిన వసతులను జిల్లా యంత్రాంగం కల్పిస్తుందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో మంగళవారం జరిగిన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ మానక్ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఐఎస్ రూపొందించిన ప్రమాణాలు నాణ్యమైన వస్తువులు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తరపున అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. బీఐఎస్ డైరెక్టర్, శాస్త్రవేత్త పీవీ శ్రీకాంత్, తన్నీరు రాకేశ్, సీతారాం, డీఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, మూర్తి పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మేధోసంపత్తి

మఠంపల్లి : పుస్తక పఠనంతోనే మేధోసంపత్తి పెంపొందుతుందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మఠంపల్లికి చెందిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు తాటికొండ వేణుగోపాల్‌రెడ్డి, ప్రముఖ రచయిత విజయార్కెతో కలిసి రాసిన వ్యక్తి వికాస పుస్తకాలు పీస్ ఆఫ్ మైండ్, ఒత్తిడిని జయించండి తదితర పుస్తకాలను మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మోటివేషనల్ తరగతులు, యువతరానికి పనికివచ్చే వ్యక్తిత్వ వికాస రచనలు చేస్తున్నందుకు వేణుగోపాల్‌రెడ్డిని అభినందించారు.

కార్పెంటర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

● బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయ

మాట్లాడుతున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూశిపాశ ధనుంజయనాయుడు

నేరేడుచర్ల, అక్టోబర్ 1 : రాష్ట్రంలో వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కార్పెంటర్ల కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూశిపాశ ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. నేరేడుచర్లలో మంగళవారం నిర్వహించిన కార్పెంటర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 50 సంవత్సరాలు నిండిన కార్పెంటర్లకు రూ. 5వేల ఫించన్ అందించాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు షరతులు లేకుండా బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించాలని కోరారు. సమావేశంలో నాయకులు మల్లాచారి, సుందరయ్య, జగన్నాథచారి, వెంకటేశ్వర్లు, లింగాచారి, సతీశ్, శంకరాచారి, జానకిరాములు, వెంకన్న, శివ పాల్గొన్నారు.

కార్పొరేట్ హెయిర్ సెలూన్‌ను వ్యతిరేకిస్తూ నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న నాయీబ్రాహ్మణులు

నేరేడుచర్ల, అక్టోబర్ 1 : నేరేడుచర్ల పట్టణంలో ఏర్పాటు చేయనున్న కార్పొరేట్ హెయిర్ సెలూన్‌ను వ్యతిరేకిస్తూ మంగళవారం స్థానిక నాయీబ్రాహ్మణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు మొగరాల వాసు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఇదే వృత్తిని నమ్ముకొని పట్టణంలో జీవిస్తున్నామని, ఇప్పుడు కార్పొరేట్ హెయిర్ సెలూన్‌ను ఇక్కడ ఏర్పాటు చేసి తమ పొట్టలు కొట్టొద్దన్నారు. కొంత కాలంగా ఇతర కులాలకు చెందిన వారు సైతం హెయిర్ సెలూన్‌ను ఏర్పాటు చేయడం దురదృష్టకరమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు అండగా నిలువాలని కోరారు. నాయకులు సత్యనారాయణ, శ్రీను, రాచమల్ల కృష్ణ, మేడిపల్లి నాగయ్య, పిల్లుట్ల లక్ష్మణ్, వీరస్వామి, ఉదయ్, రాంప్రసాద్, సతీశ్, సుందర్, నాగయ్య, కార్తీక్, ఉపేందర్, నాగరాజు, వీరబాబు, ధనమూర్తి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో భవన నిర్మాణ కార్మికుల అన్యాయం

కార్మికులతో జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమయ్యగౌడ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం

మఠంపల్లి, అక్టోబర్ 1 : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేస్తున్నదని జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యలక సోమయ్యగౌడ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. మఠంపల్లి మండల మంచ్యాతండా గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు మంగళవారం సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చేయాలని కోరారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు వెల్ఫేర్ బోర్డు నిధులు అప్పజెప్పడం సరికాదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అనంత ప్రకాశ్, రన్‌మియా, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి అమరారపు వెంకటేశ్వర్లు, సందీప్, పల్లె నాగమణి, కేతావత్ సక్రు, నాగ మౌలాలి, గోపాల్, విజయ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్షయింటు అయిన శ్రీ షేక్ అక్బర్, తండ్రి రంజాన్ అలి, వయస్సు 59 సం॥, నివాసము కోదాడ పట్టణము మరియు మండలం సూర్యాపేట జిల్లా గారి సంజాయిషీ మేరకుదిగువ ప్రకటన ద్వారా సమస్త ప్రజాసీకమునకు తెలియజేయునది ఏమనగా, నా క్షయింటు ఈ దిగువ చూపబడిన షెడ్యూలు దాఖాలా భూమి స్థలమును మహంకాళి వెంకట రామసుబ్రమణ్య శర్మ గారిచే నియమించబడిన విక్రయ ఒప్పంద సహిత జి.పి.ఏ. ఏజంటు అయిన చిలకమర్రి చైతన్య భార్గవ చార్యులు గారి నుండి ద.నెం.2508/2023 ద్వారా ఖరీదు పొందియున్నారనియు మరియు సదరు మహంకాళి వెంకట రామసుబ్రమణ్య శర్మ గారు ఇట్టి ఆస్తిని బండి మోనిక గారి నుండి ద.నెం.2877/2021 ద్వారా ఖరీదు పొంది ద.నెం.10066/2021 ద్వారా చిలకమర్రి చైతన్య భార్గవ చార్యులు గారికి విక్రయము చేసి తన ఏజంటుగా నియమించుకొనారనియు, సదరు బండి మోనికగారు ఇట్టి ఆస్తిని ద.నెం.2293/2012 ద్వారా శేకాకోళ్ళపు శ్రీనివాస్ గారి నుండి క్రయం పొందినారనియు మరియు వీరు ద.నెం.204/1996 ద్వారా సదరు స్థలమును వంటిపులి గోపయ్య గారి నుండి ఖరీదు పొందియున్నారనియు మరియు ద.నెం.1727/1994 ద్వారా సదరు వంటిపులి గోపయ్య గారు తమ్మర శేషగిరిరావు గారిచే ద.నెం.408/1993 (ఎస్.ఆర్.ఓ. వరంగల్) ద్వారా నియమితులైన జి.పి.ఏ. ఏజంటు అయిన తమ్మర వెంకటేశ్వరరావు గారి నుండి భూమిగా ఖరీదు పొందియున్నారనియు మరియు నా క్షయింటు ఏదైనా ఆర్థిక సంస్థ నుండి గృహనిర్మాణ ఋణము పొందు నిమిత్తము పైన తెలిపిన అన్ని దస్తావేజులను జిరాక్సు తీయించుకొనుటకు వెళ్లిన సమయములో ద.నెం.204/1996 పోయినదనియు అట్టి దస్తావేజు దొరుకుట కొరకు చేసిన అన్ని ప్రయత్నములు ఫలించలేదనియు మరియు ఇట్టి దస్తావేజుపై ఎలాంటి తనఖాలు, పాలసంబంధాలు ఇతరత్రా వ్యవహారములు లేవనియు, మరియు ఇట్టి ద.నెం.204/1996 ఎవరికైనా దొరికిన యెడల లేదా సదరు ఆస్తిపై ఎవరికైనా న్యాయపర హక్కులు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన వారం (7) రోజులలో ఈ క్రింది చిరునామాదారును అన్ని ఆధారాలతో కలుపవలెననియు లేని యెడల నా క్షయింటు సదరు పోయిన దస్తావేజుకు సరియగు నకలును సంబంధిత ఎస్.ఆర్.ఓ. నుండి పొంది ఋణ ప్రయత్నం చేయుటకు సంసిద్ధత్రయినాడనియు, గడువు తదుపరి వచ్చు ఎటువంటి అభ్యంతరములు వెల్లవనియు, నా క్షయింటును బద్దుడిని చేయరేవనియు తెలుపనైనది.

షెడ్యూలు: నల్గొండ జిల్లా రిజిస్ట్రారు వారి అజ్మాయిషీకి లోబడి కోదాడ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయాధికార పరిధిలోయున్న సూర్యాపేట జిల్లా, కోదాడ మండలం, కోదాడ మున్సిపాలిటీ బ్లాక్ నెం.1 మరియు కోదాడ రెవిన్యూ లిమిట్స్‌లో సర్వే నెం.66 మిం.లే. ప్లాటు నెం. కూ/13 దాఖల విక్రయ విస్తీర్ణం ఉ.గ.270లకు సరిత్తైన చదరపు మీటర్లు 225.72లకు హద్దులు: AS No.2118006211. షెడ్యూలు ఆస్తి బ్లాక్ నెం.12లో రామిరెడ్డిపాలెం న్యూ ప్లాటింగ్ ఏరియాలో కలదు.

ఉత్తరం: ప్లాట్ నెం.కూ/12 దాఖల స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెం.కూ/14 దాఖల స్థలం, **తూర్పు:** మున్సిపాలిటీ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.ఆర్/13 దాఖల స్థలం

కోదాడ
తేదీ:01-10-2024

సం/- (శ్రీనివాసుల శ్రీనివాసు)
అడ్వకేట్, కోదాడ
సెల్ నెం.8500240025

కాంగ్రెస్ పాలనలో భవన నిర్మాణ కార్మికుల అన్యాయం

భవన నిర్మాణ కార్మికులు మంగళవారం సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చేయాలని కోరారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు వెల్ఫేర్ బోర్డు నిధులు అప్పజెప్పడం సరికాదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అనంత ప్రకాశ్, రన్‌మియా, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి అమరారపు వెంకటేశ్వర్లు, సందీప్, పల్లె నాగమణి, కేతావత్ సక్రు, నాగ మౌలాలి, గోపాల్, విజయ పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు అందజేత

గరిడేపల్లి, సెప్టెంబర్ 1 : మండలంలోని పానుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు నర్సకుమారిని మంగళవారం గ్రేటర్ వాసవీ క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 3వేల విలువ గల స్టడీ చైర్‌లను అందజేశారు. కార్యక్రమంలో గెల్లి పుష్పలత, కట్టా శ్రీనివాస్, మన్నెం మణికుమారి, నిమ్మల శ్రీనివాస్, మన్నె ప్రభాకర్, సంపంగి శ్రీనివాస్, నగేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

పేరు మార్పు

చిత్తలూరి దివ్య, W/o. కీట రాజశేఖర్ R/o. H.No.12-85 1/E/A, శ్రీనివాసనగర్ కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ వాసినైన నేను నా పేరును చిత్తలూరి దివ్య నుంచి కీట దివ్య గా మార్చుకున్నాను.

NLG-

CHANGE OF NAME

I. CHITHALURI DIVYA W/o.Keeta Rajasekhar, R/o. H.No.12-85 1/E/A, Srinivasa nagar, Kodad, Suryapet Dist. Telangana have changed my name from **CHITHALURI DIVYA** to **KEETA DIVYA** for all purposes.

NLG -

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తొలుపునూరి : 9182777638

బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు

● మార్కెట్లలో జోరుగా పూల విక్రయాలు

సూర్యాపేట మినీ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన బారికేడ్లు, లైటింగ్

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 1 : నేడు ఎంగిలి పువ్వు బతుకమ్మ సందర్భంగా జిల్లా కేంద్రంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సద్దుల చెరువు, పుల్లారెడ్డి చెరువు, నల్లచెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ చెత్త చెదారంతో తొలగించడంతో మట్టితో చదును చేయించారు. లైటింగ్ సౌకర్యం కల్పించారు. ఆయా ప్రాంతాల్లోని చెరువుల వద్ద బతుకమ్మలను నీటిలో వదిలేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచనున్నారు. ఇక మార్కెట్లలో బతుకమ్మ కోసం పూల అమ్మకాలు జోరుగా సాగాయి. బంతి, గులాబీ పూలు కిలో రూ.100 ఉండగా, చామంతి పూలు కిలో రూ. 200 పలికాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి తెచ్చిన రంగురంగుల గునుగు పూలు కట్టలు రూ. 50కి మూడు చొప్పున విక్రయించారు. బతుకమ్మకు ప్రత్యేకంగా చెప్పుకొనే తంగేడుపువ్వు మాత్రం రెండు కట్టలు రూ. 100 అమ్మారు. ధర ఎంత ఉన్నా ఏడాదికోసారి వచ్చే పూల పండుగకు మహిళలు పెద్ద ఎత్తున పూలను కొనుగోలు చేస్తుండడంతో పట్టణంలో సందడి నెలకొంది.

పలు విద్యా సంస్థల్లో బతుకమ్మ సంబురాలు

నేరేడుచర్ల/తిరుమలగిరి/మేళ్లచెర్వు/నడిగూడెం/మోతె/తుంగతుర్తి/చిలుకూరు/సూర్యాపేట టౌన్/సూర్యాపేట అర్బన్/అర్వపల్లి : ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మలు పేర్చి ఉపాధ్యాయునులు, విద్యార్థులు ఆడిపాడారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఇందులో పాల్గొన్నారు.

కోదాడ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

మేళ్లచెర్వు ఐడియల్ స్కూల్‌లో..

అర్వపల్లి :రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలలో..

సూర్యాపేటలో..

నేరేడుచర్ల అంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో

నడిగూడెం : కరివిరాల మోడల్ స్కూల్‌లో బతుకమ్మలను తీసుకొస్తున్న విద్యార్థినులు

సూర్యాపేట స్పందన డిగ్రీ కళాశాలలో ..

చిలుకూరులో బతుకమ్మలతో విద్యార్థినులు

మోతెలో బతుకమ్మలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

సూక్ష్మ బతుకమ్మ



కోదాడ, అక్టోబరు 1 : కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు తమలపాకుల సైదులు 28 మిల్లీల ఎత్తు గల బతుకమ్మను తయారు చేశారు. క్లే సాయంతో పెన్సిల్ మొనపై 28 మిల్లీల బతుకమ్మను ఆవిష్కరించారు. ఈయన ఇప్పటికే రెండు విడుతలుగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించారు.

మట్టపల్లిలో పవిత్రోత్సవాలు

పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న అర్చకులు,వేద పండితులు

మఠంపల్లి, అక్టోబర్ 1 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో మంగళవారం పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఉదయం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, వాస్తు పూజ, వాస్తు హోమం, వాస్తు పర్యగ్నీకరణ, పంచగవ్య ప్రోక్షణ, అగ్నిమథనం, శిలా విహరణం, అకల్మష హోమం, అగ్ని ప్రతిష్ఠాపన, హరిద్రోదక ప్రోక్షణ, సప్తదశ కుంభసాధన, అవాసన, అభిమర్శన, సాయంత్రం 7గంటలకు అగ్ని ధ్యానం, శయ్యావేది ప్రకల్పనం, పవిత్ర ఆవాహనం, పంచశయ్యాధివాసాలు, సుదర్శన యంత్ర స్థాపన, హౌత్ర ప్రశంసనం, బలిహరణ తదితర పూజా కార్యక్రమాలను ఖమ్మం జిల్లా ముత్తారం గ్రామానికి చెందిన యాజ్ఞికులు, ఆగమ ప్రవర బొర్రా వాసుదేవాచార్యుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయ్ కుమార్, ఈఓ సిరికొండ నవీన్, అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభాచార్యులు, బదిరీనారాయణ చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలపై చర్యలు తీసుకోవాలి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య

మాట్లాడుతున్న సీతయ్య

తుంగతుర్తి, అక్టోబర్ 1 : హైదరాబాద్‌లోని మూసీ పరీవాహక ప్రాంత బాధితులకు పరామర్శకు వెళ్లి వస్తున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ గూండాలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి నిప్పుపెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ ఘటనపై పోలీసులు తక్షణమే విచారణ చేపట్టాలని, నేరస్తులు ఎంత పెద్దవారైనా వదిలేదిలి పెట్టొద్దని తెలిపారు. ఇలాంటి అరాచకాలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

డబుల్ బెడ్రూం ఇండ్లలో మౌలిక వసతులు కల్పించాలి

● బీఆర్ఎస్ కోదాడ పట్టణ అధ్యక్షుడు నయీం

తాసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న ఎస్‌కే నయీం, నాయకులు

కోదాడ/కోదాడ రూరల్, అక్టోబర్1 : కోదాడ పట్టణ పరిధి బాలాజీనగర్‌లో పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయాలకు మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అందించాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే నయీం అన్నారు. తాసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల ఇండ్లపై రాజకీయం చేయొద్దని, పారదర్శకంగా డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారని, తెలిపారు. అన్ని వసతులు కల్పించి ఇండ్లు కేటాయించాలని కోరారు. అనంతరం తాసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గట్ల కోటేశ్వర్‌రావు, చింతల నాగేశ్వర్‌రావు, యూత్ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్, నాయకులు అభిదర్‌నాయుడు, చలి గంటి వెంకట్, గొర్రె రాజేశ్, దొంగరి శ్రీనివాస్, బచ్చలకూరి నాగరాజు, అబ్బు బకార్, మజాహర్, ఆరీఫ్, కాసాని మల్లన్న, ఖాజా,నిసార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లత

యువత నచ్చిన రంగంలో రాణించాలి: అదనపు కలెక్టర్ లత

సూర్యాపేట అర్బన్, అక్టోబర్ 1 : యువత నచ్చిన రంగంలో కష్టపడి జీవితంలో ఎదుగాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. సూర్యాపేటలోని శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువ జనోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. యువత స్వామి వివేకానంద, భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. 35సంవత్సరాలు వచ్చే సరికి కుటుంబ బాధ్యతలు ఎక్కువగా ఉంటాయి, 15-20 సంవత్సరాల వయసు నుంచే యువత సక్రమంగా ఆలోచించి జీవితంలో రాణించాలని, సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ మేళాను ఆమె వీక్షించారు.

కుతుబ్‌షాపురం వాసికి ఏఈఈ ఉద్యోగం

ఏఈఈ ఉద్యోగం సాధించిన గోపి

గరిడేపల్లి, అక్టోబర్ 1 : ఇటీవల విడుదల చేసిన ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిగ్యూటివ్ ఇంజినీరింగ్ ఫలితాల్లో మండలంలోని కుతుబ్‌షాపురం గ్రామానికి చెందిన కారింగుల గోపి మంచి ర్యాంకు సాధించారు. పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించినట్లు గోపి తెలిపారు. 2018 నుంచి 6 సంవత్సరాలుగా దూపహాడ్ రైతు వేధిక క్లస్టర్‌లో ఏఈఓగా పని చేస్తూనే మరోవైపు పలు ఉద్యోగ పరీక్షలకు సిద్ధమయ్యానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు మండల, గ్రామ ప్రజలు అభినందించారు.

ఆర్థిక సాయం

తిరుమలగిరి అక్టోబర్ 1 : మండల పరిధిలోని వెలిశాల గ్రామానికి చెందిన ఎనగందుల వెంకన్న ఇటీవల మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మృతుని కుటుంబానికి రూ.10 వేల పంపగా మాజీ ఎంపీటీసీ పొన్నం సరిత వెంకన్న అందించారు. బాధిత కుటుంబాని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఏటీఎంలో వైర్లు కట్ చేసి నగదు డ్రా

● డబ్బులు రాలేదని బ్యాంకు అధికారులకు ఫిర్యాదు
● చోరీలకు పాల్పడిన ఇద్దరు అరెస్టు
● 8 ఏటీఎం కార్డులు, 10వేల నగదు స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 1 : పలు ఏటీఎంలలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి వివిధ బ్యాంకులకు చెందిన 8 ఏటీఎం కార్డులు, రూ .10వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ జి.రవి తెలిపారు. సూర్యాపేట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని పోచంపల్లి బ్యాంకు ఏటీఎంలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు సీసీ కెమెరాలను తొలగించి చోరీ చేసినట్లు సెప్టెంబర్ 27న సదరు బ్యాంకు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. పట్టణంలోని హైటెక్ బస్టాండ్ సమీపంలో మంగళవారం పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన గౌరవ్ కుమార్ యాదవ్, ఉదయ భాను అనుమానాస్పదంగా కనిపించడంలో వారిని అదుపులోకి తీసుకొని విచారించారని చెప్పారు. సెప్టెంబర్ 27, 28 తేదీల్లో పట్టణంలోని పోచంపల్లి బ్యాంకు, డీబీఎస్ బ్యాంకుల ఏటీఎంలలో చోరీకి పాల్పడినట్లు వారు అంగీకరించారు. నిందితులు వారి కుటుంబ సభ్యులు, బంధువుల ఏటీఎం కార్డులతో పాత టెక్నాలజీతో కూడిన ఏటీఏంలలో నగదును డ్రా చేస్తారని, ఆ సమయంలో ఏటీఎం మిషన్ వద్ద సీసీ కెమెరాలను తొలగించి నగదు ఏటీఎం మిషన్ నుంచి బయటకు వచ్చే సమయంలో ఏటీఎం మిషన్‌కు ఉండే ఓ కేబుల్ వైర్‌ను తొలగిస్తారని తెలిపారు. నగదు బయటకు రాగానే తీసుకొని నగదు రాలేదని ఏటీఎం మిషన్ మరమ్మతు అయిందని బ్యాంకు అధికారులకు ఫిర్యాదు కార్డు దారులైన తమ బంధువులతో ఫిర్యాదు చేయిస్తారని, దీంతో పరిశీలించిన బ్యాంకు అధికారులు ఏటీఎం మరమ్మతులో ఉండడంతో తిరిగి ఖాతాదారుడి ఖాతాలో నగదును జమ చేస్తారని తెలిపారు. దీంతో బ్యాంకుకు నష్టం జరుగుతుందన్నారు. ఇరువురు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేయగా మరో నిందితుడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన విమల్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ జి.రాజశేఖర్, పట్టణ ఎస్ఐ కుశలవ, సిబ్బంది గొర్ల కృష్ణయ్య, గోదేశి కరుణాకర్, జోగు సైదులు, చీకూరి మధు, సందీప్ ఉన్నారు.

కేఆర్ఆర్ కళాశాలలో విద్యార్థులకు క్విజ్

క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపాల్ రమణారెడ్డి, అధ్యాపకులు

కోదాడ, అక్టోబరు 1: జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు క్విజ్ పోటీలు నిర్వహించామన్నారు. విద